GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : బుధవారం- డిసెంబర్ 27-2023 పేజీలు : 3



## మోదీతో గంటసేపు చర్చించాం

### పెండింగ్ నిధులను అడిగాము

### రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క

**టీ మీడియా, డిసెంబర్ 26,ఢిల్లీ :**
ప్రధాని మోదీతో దాదాపు గంటపాటు ఏయే విషయాలపై చర్చించామన్న వివరాలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాకు తెలిపారు. విభజన చట్టం ప్రకారం సాధించాల్సిన ప్రయోజనాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాల్సిందిగా మోదీని కోరామన్నారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను అడిగామనన్నారు.సమాఖ్య స్ఫూర్తిలో భాగంగా మోదీని కలిశామని భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెచ్చుకున్నామని అన్నారు. ఈ మూడు విషయాలపై గత బీఆర్ఎస్ సర్కారు తాత్సారం చేసిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం నుంచి గత సర్కారు నిధులు తీసుకురాలేకపోయిందని భట్టి విక్రమార్క అన్నారు. తాము విభజన హామీలను మోదీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరామని అన్నారు. అలాగే, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు గురించి, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా గురించి విజ్ఞప్తులు చేశామని తెలిపారు. కేంద్రం నుంచి రావల్సిన నిధులు, పాత బకాయిలు, పెండింగ్ లో ఉన్న బిల్లులు తదితర విషయాలను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు.తెలంగాణ సంక్షేమం, అభివృద్ధిపై చర్చించారు. అంతేకాకుండా కేంద్రం నుంచి రావల్సిన నిధులు, పాత బకాయిలు, పెండింగ్ లో ఉన్న బిల్లులు తదితర విషయాలను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డి చెప్పిన వాటిని తప్పకుండా అమలు చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన వివిధ రకాల గ్రాంట్లు, పెండింగ్ నిధుల గురించి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకం కింద రాష్ట్రానికి నిధులు రావాల్సి ఉంది. ఈ పథకం కింద హైదరాబాద్ మినహా అప్పటి ఉమ్మడి తొమ్మిది జిల్లాలకు 50 కోట్ల చొప్పున 450 కోట్లు రావాల్సి ఉంది. గత మూడేళ్లకు సంబంధించి 1,350 కోట్ల రూపాయల గ్రాంటు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని విడుదల చేయాలని ప్రధాని మోదీని, సీఎం రేవంత్ కోరినట్లు

## న్యూఇయర్ పార్టీ

# ముసుగులో చీకటి యవ్వారం

### అశ్లీలం, సెక్స్, డ్రగ్స్, గంజాయి..!

### సన్‌బర్న్'కు ఇదే కేరాఫా.?

### ఫారెన్ ఫెస్టివల్. పాశ్యాత్య సంస్కృతి



**చ టి మీడియా, డిసెంబర్ 26,హైదరాబాద్:**
సన్‌బర్న్..! పేరుకు తగ్గట్టే ఇది ఫారెన్ ఫెస్టివల్. పాశ్యాత్య సంస్కృతిని తొందరగా అందిపుచ్చుకునే భారత్‌లోకి కూడా సన్‌బర్న్ ఎంట్రీ ఇచ్చింది. ఈ సన్‌బర్న్ షో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద షో. పెద్ద పెద్ద సౌండ్స్‌తో హుషారెత్తించే పాటలకు డ్యాన్స్ చేస్తుంటారు పార్టీ లవర్స్. పూనకాలు వచ్చినట్టు అందరూ ఊగిపోతుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇదో మ్యూజికల్ డ్యాన్స్ ఫెస్టివల్.2007లో గోవాలో ఎంట్రీ ఇచ్చిన సన్‌బర్న్ ఈవెంట్‌కి.. నెమ్మదిగా క్రేజ్ రెట్టింపైంది. టాప్ ఈవెంట్ కావడం.. ఇండియాలో కేవలం గోవాలో మాత్రమే.. అది కూడా ఏడాదికి మూడు రోజులే జరుగుతుండటంతో వేల మంది ఈ ఈవెంట్‌కి వెళ్లడం స్టార్ట్ చేశారు. ఏటా ఎప్పుడెప్పుడు జరుగుతుందా అని ఆత్రుతగా ఎదురుచూస్తుంటారు పార్టీ లవర్స్. ఈవెంట్‌లో ఫుడ్, డ్రింక్స్ కూడా వెరీ స్పెషల్. ఫుడ్ అండ్ డ్రింక్ స్టాల్స్‌తో పాటు షాపింగ్ స్టాల్స్ కూడా ఏర్పాటు చేస్తుండటంతో ఆల్ ఎట్ వన్ స్టాప్ అన్నట్టుగా మారింది. రాను రానూ క్రేజ్ రెట్టింపవుతూ వచ్చింది.విదేశాల్లో జరిగిన సన్‌బర్న్ ఈవెంట్ ఎలా ఉన్నా.. ఇండియాలో జరిగిన ఈవెంట్‌తో సన్‌బర్న్ రూపురేఖలు మారిపోయాయి. అసలే గోవా..! ఇష్టారాజ్య సంస్కృతి. డ్రగ్స్, అమ్మాయిలు, విదేశీ లిక్కర్, దేనికీ ధోకా ఉండదు అక్కడ. ఇంకేం%ొా% రెచ్చిపోయారు ఈవెంట్ నిర్వాహకులు. బిగ్గెస్ట్ మ్యూజికల్ ఫెస్టివల్‌కి రిఫ్రెష్మెంట్ పేరుతో డ్రగ్స్, సెక్స్, న్యూడిటీ యాడ్ చేశారు. మరింత పాపులర్ అయ్యింది. ఈవెంట్ ఎంట్రీ పాసుల కోసం ఏడాది కాలం ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఎంట్రీ పాసుల ధరలు కూడా లక్ష రూపాయలకు పైనే చేరింది. దీంతో.. బడాబాబులు మాత్రం వెళ్లడం స్టార్ట్ చేశారు. సెలబ్రిటీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. టాలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్, కోలీవుడ్.. ఇలా అన్ని రాష్ట్రాల సెలబ్రిటీలు.. తమ రాష్ట్రంలో దొరకని ప్రైవసీని గోవా సన్‌బర్న్‌లో వెతుక్కున్నారు.2007 నుంచి 2015 వరకు తిరుగులేకుండా జరిగిన సన్‌బర్న్ ఈవెంట్‌కి అడ్డంకులు ఎదురయ్యాయి. 2016లో గోవా ప్రభుత్వం సన్‌బర్న్ షోకి అనుమతులు రద్దు చేసింది. సన్‌బర్న్ ఈవెంట్ జరగకూడదని ఆదేశాలు జారీ చేసింది. దీంతో 2016, 2017లో పూణె వేదికగా సన్‌బర్న్ జరిగింది. ఇక్కడా.. ఇదే ధోరణి. శివసేనతోపాటు కొన్ని రాజకీయ పార్టీలు అడ్డుకోవడంతో సన్‌బర్న్ ఇక్కడా నిలిచిపోయింది. గోవాలో ప్రభుత్వం మారడంతో 2019లో తిరిగి గోవాకు అడ్డా మార్చింది. అయితే.. 2017లో పూణెతో పాటు హైదరాబాద్‌లో కూడా సన్‌బర్న్ నిర్వహించారు.2017లో గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన సన్‌బర్న్ షోకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అప్పటికే వివాదాలకు కేరాఫ్ అడ్రస్ అయిన సన్‌బర్న్ షోకి అనుమతులు ఎలా ఇస్తారని కాంగ్రెస్ నాయకులు గచ్చిబౌలి స్టేడియం ఎదుట, సైబరాబాద్ సీపీ ఆఫీస్ ఎదుట ఆందోళనలు చేపట్టారు. ఇదే ఈవెంట్‌కి ఓ వ్యక్తి గన్‌తో రావడం పెద్ద కలకలం రేపింది. చెకింగ్ పాయింట్‌లో గుర్తించిన పోలీసులు.. తుపాకీతో పాటు తుపాకీ క్యారీ చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. 2019లో మాదాపూర్ నోవాటెల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సన్‌బర్న్ ఈవెంట్‌లోనూ పెద్ద రచ్చ అయ్యింది. బీజేపీ, బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ నేతలు హోటల్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. హోటల్‌పై రాళ్లు రువ్వారు. పెద్ద దుమారమే రేపింది.2022 నవంబర్‌లోనూ శంషాబాద్ జీఎంఆర్ అరేనాలో సన్‌బర్న్ ఈవెంట్ జరిగింది. ఇక్కడా%ొా% ఇదే రచ్చ. కాంగ్రెస్ నేతలు అడ్డుకునేందుకు వెళ్లారు. ఈ ఈవెంట్‌లో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం పెద్ద కలకలం సృష్టించింది. అయితే.. తాజాగా మరోసారి సన్‌బర్న్ ఈవెంట్ పెద్ద దుమారం రేపుతోంది. సీఎం రేవంత్.. సన్‌బర్న్ విషయంలో సీరియస్ అయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో సన్‌బర్న్ ఈవెంట్‌కు అనుమతులు ఇవ్వొద్దని ఆదేశించడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈవెంట్ నిర్వాహకుడు సుమంత్‌ని పిలిచి విచారించారు సైబరాబాద్ సీపీ.2007లో శైలేంద్ర సింగ్ స్టార్ట్ చేసిన సన్‌బర్న్ రూపురేఖలే మారిపోయాయి. గోవా వెగటార్ బీచ్ వేదికా.. అరేబియా సముద్రం అంచున%ొా% అద్భుతమైన సూర్యాస్తమయ సమయంలో మ్యూజిక్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేస్తుంటే ఆ మజానే వేరు. అలాంటి ఈవెంట్.. ఇప్పుడు అడ్డదారులు తొక్కింది. ఇప్పుడు సన్‌బర్న్ అంటేనే%ొా% అశ్లీలం, సెక్స్, డ్రగ్స్, గంజాయి..!

## పాకిస్తాన్ ఎన్నికల బరిలో భారతీయ యువతి

**టి మీడియా, డిసెంబర్ 26,పాకిస్తాన్ :**



పాకిస్థాన్‌లో ఎన్నికల హడావిడి మొదలై పోయింది. 2024 ఫిబ్రవరి 8న అక్కడ సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో సవీరా పర్కాష్ అనే భారతీయ యువతి పోటీ చేయడం చర్చకు దారితీసింది. ఖైబర్ పఖ్తుంక్వాలోని బునర్ నియోజకవర్గం నుంచి సవీరా బరిలోకి దిగనుంది.పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ టికెట్ నుంచి ఈమె పోటీ చేస్తుండడం గమనార్హం.
ఈ పార్టీ పాకిస్థాన్‌లో పుట్టినవారికే టికెట్లు ఇస్తుంది. ఇప్పుడు ఈ పార్టీ సవీరాకు టికెట్ ఇవ్వడం వెనుక ఓ కారణం ఉంది. సవీరా తండ్రి ఓం ప్రకాశ్ పాకిస్థాన్‌లో డాక్టర్‌గా పనిచేసేవారు. ఆయన దాదాపు 35 ఏళ్ల పాటు పాకిస్థాన్ పీపుల్స్ పార్టీకోసంపనిచేసారు.అదీకాకుండా బునర్ ప్రాంతం నుంచి ఇప్పటి వరకు ఏ మహిళ కూడా పోటీ చేసింది లేదు. అలాంటిది ఈ హిందూ యువతి ఇప్పుడు పోటీ చేయనుంది. ఇది మంచి పరిణామమే అని అక్కడి పలు పార్టీ నేతలు కూడా అంటున్నారు. సవీరా కూడా తన తండ్రి లాగే అబోట్టాబాద్ మెడికల్ కాలేజ్ నుంచి గ్యాడ్రుయే షన్ పూర్తి చేసింది. బునర్ ప్రాంతంలోని యువతులకు తన వంతు సాయం చేయా లని రాజకీయాల్లోకి అడుగు పెడుతున్నట్లు సవీరా తెలిపింది. పాకిస్థాన్ ఎన్నికల సంఘం మహిళలకు 5% రిజర్వేషన్ కల్పించింది. అయినప్పటికీ ఏ మహిళ కూడా పోటీ చేసేందుకు ముందుకు రావడం లేదు. సవీరాను చూసైనా ధైర్యం తెచ్చుకుని ఎన్నికల్లో పోటీ చేస్తారేమో చూడాలి..



## అప్పు చేసి నాలుగు భవనాలు కడితే అది అభివృద్దా.?

### మంత్రి పొంగులేటి

**టీ మీడియా, డిసెంబర్ 26, పాలేరు :**
అప్పులు చేసి భవనాలు కడితే అభివృద్దా? అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ ను ఎందుకైతే అధికారం లోకి తెచుకున్నారో 100 కు 100 శాతం అమలు చేసి చూపుతామన్నారు. పాలేరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అప్పులు కోట్లలో ఉన్నా కూడా మాట తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పును మేం చేయదల్చుకోవడం లేదన్నారు. మేం విడుదల చేసిన శ్వేత పత్రానికి వ్యతిరేకంగా స్వేద పత్రాలు విడుదల చేసారన్నారు. కరెంట్ విషయంలో నిలదీసిన వెంటనే లాక్ బుక్ లు మాయం చేశారని తెలిపారు. ధరణి లో తప్పులున్నాయి అంటే కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో వేయమన్నారని గుర్తు చేశారు. ప్రజలు ఎవరిని బంగాళాఖాతంలో వేశారో చూశాంగా అంటూ కామెంట్ చేశారు. 100 రోజుల్లో హామీలన్నీ నెరవేర్చే ఉద్దేశ్యంతోనే ఈ సమీక్షలు అన్నారు. జనాలు వాళ్ళ మాయ మాటలు నమ్మలేదన్నారు. ప్రజల కోసం సేవకులుగా పనిచేస్తామన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజా గుమ్మానికి సంక్షేమ పథకాలను పంపిస్తామన్నారు. మీరు తిన్నదంతా ఎలా కక్కించాలో మాకు తెలుసంటూ బిఆర్ఎస్ ను హెచ్చరించారు.

## ఉక్రెయిన్ దాడిలో నౌక ధ్వంసం

### రష్యా రక్షణ శాఖ

**టీ మీడియా, డిసెంబర్ 26, మాస్కో:**
ఉక్రెయిన్ బలగాలు జరిపిన వైమానిక దాడిలో క్రిమియాలోని రష్యా నౌక ధ్వంసమైనట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ మంగళవారం తెలిపింది. ఫియోడోసియా నగరంలో ల్యాండ్ చేసిన నొవొచెర్కాస్క్ నౌకను ఉక్రెయిన్ విమానం ప్రయోగించిన క్షిపణులు ధ కొట్టాయని పేర్కొంది. దాడి సమయంలో రెండు ఉక్రెయిన్ ఫైటర్‌జెట్‌లను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. గత కొన్ని నెలలుగా, ఉక్రెయిన్ దళాలు అధికంగా సముద్ర డ్రోన్‌లను వినియోగించి క్రిమియా పై దాడులు చేపట్టాయని అన్నారు. నల్లసముద్రంలో నావిగేషన్‌ను పునరుద్ధరించడానికి ఉక్రెయిన్‌ను అనుమతించడంతో పాటు మిలియన్ టన్నుల ధాన్యాన్ని ఎగుమతి చేయడానికి అనుమతించడంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఈ దాడులకు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. నౌక దెబ్బతిన్న దానిపై నివేదిక లేదు.

## ఫాక్స్‌కాన్ భవిష్యత్ ప్రాజెక్టులకు

# సహకారం అందిస్తాం

### సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 26, హైదరాబాద్ :**
ఫాక్స్‌కాన్ సంస్థ తెలంగాణలో చేపట్టబోయే భవిష్యత్ ప్రాజెక్టులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొంగరకలాన్ ఉత్పాదక కేంద్రానికి కూడా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో ఫాక్స్‌కాన్‌కు చెందిన ప్రతినిధుల బృందం మంగళవారం కలిశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ శాంతి కుమారి ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామన్నారు. పరిశ్రమల అభివృద్ధి, ఏర్పాటుకు కావాల్సిన అనుమతులు సులభంగా అందించడం తోపాటు, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామని తెలిపారు.

2023, డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వంతో ఫాక్సాకాన్ గ్రూప్ ఒప్పందం కుదిరింది. ఈ సంస్థ ప్రధానంగా ఆపిల్ ఐఫోన్లను తయారు చేస్తుంది.



ఫాక్స్‌కాన్ ప్రధాన కస్టమర్లలో గూగుల్, జియోమి, అమెజాన్, అలీబాబా గ్రూప్, సీస్కో, డెల్, ఫేస్‌బుక్, సోని, మైక్రోసాఫ్ట్, నోకియా వంటి సంస్థలు ఉన్నాయి. చైనా, వియత్నాం, థాయ్‌లాండ్, మలేషియా, అమెరికా, యూరప్, భారత్ సహా 24 దేశాలలో ఫాక్సాకాన్ సంస్థ కార్యకలాపాలు సాగిస్తున్నది. ఫాక్స్‌కాన్ సంస్థ ఎలక్ట్రానిక్స్ తయారుచేసే వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా 1,00,000 ఉద్యోగాలను కల్పిస్తామనే హామీతో తెలంగాణ ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం (%వీశీఖ%)పై సంతకం చేసింది. మొదటి దశలో, వచ్చే రెండేళ్లలో 25000 ఉద్యోగాలు కల్పించనున్నారు.

## గ్రామాల్లోని ఆణిముత్యాలను

# వెతికి దేశానికి అందిస్తాం

### సీఎం జగన్

**టీ మీడియా, డిసెంబర్ 26, గుంటూరు :**
ఆంధ్రప్రదేశ్‌లో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా సంబరాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం గుంటూరు జిల్లా నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్‌లో సీఎం జగన్ క్రీడా పోటీలను ప్రారంభించారు. బ్యాడ్మింటిన్ ప్లేయర్ కిందాంబి శ్రీకాంత్ కలిసి సిఎం జగన్ క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం జరిగిన సభలో సిఎం జగన్ మాట్లాడుతూ.. 'ఆడుదాం ఆంధ్ర' పోటీల ద్వారా అంతర్జాతీయ స్థాయికి మన క్రీడాకారులను పరిచయం చేయడమే లక్ష్యం అని ఏపీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. గ్రామాల్లోని ఆణిముత్యాలను దేశానికి అందిస్తామని, ఈ క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే మైలురాయి అని పేర్కొన్నారు. ఆరోగ్యం సరిగా ఉండాలంటే మన జీవితంలో క్రీడలు అవసరమని, క్రీడలతో అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్నారు. గ్రామాల్లో ఆరోగ్యం కోసం ఫ్యామిలీ డాక్టర్ విధానం తీసుకు వచ్చామనిజ. దేశానికి ఫ్యామిలీ డాక్టర్ విధానం ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తామన్నారు. క్రికెట్లో అత్యున్నత ప్రమాణాలు పెంచేందుకు చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందని..బ్యాడ్మింటిన్‌లో పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్ వంటి వారి సహకారంతో గ్రామీణ స్థాయిలో కోచింగ్



ఇప్పిస్తామని తెలిపారు. ఈ పోటీల కోసం 9వేల ప్లే గ్రౌండ్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. 47 రోజులు, ఐదు దశల్లో పోటీల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడా సంబురాలు ఇకపై ప్రతీ ఏడాది జరుగుతాయని తెలిపారు. రూ.12కోట్లకుపైగా నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న సీఎం జగన్.. క్రికెట్ కిట్స్, వాలీబాల్ కిట్, బ్యాడ్మింటన్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్, మంత్రి రోజా క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సహపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మెరుగ నాగార్జున, విడదల రజనీ, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, ముస్తఫా, ఎం.ఎల్.సి.లు లెళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, జంగా కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## 30న అయోధ్యకు ప్రధాని మోడీ..

### రైల్వే స్టేషన్, ఎయిర్ పోర్ట్ ఆవిష్కరణ

**టి మీడియా, డిసెంబర్ 26,అయోధ్య:**
రామయ్య జన్మభూమి అయోధ్యలో బాల రామయ్య కొలువుదీరనున్నాడు. ఈ నేపథ్యంలో అయోధ్యాపురిని అందంగా అలంకరిస్తున్నారు. జనవరి 22 వ తేదీన రామాలయం ప్రాణ ప్రతిష్ట జరగనున్న నేపథ్యంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. డిసెంబర్ 30న ప్రధాని నరేంద్ర మోడీ అయోధ్యకు రానున్నారు. అంతకు ముందే అయోధ్యలో భారీ ఎత్తున మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేస్తున్నారు. అనేక అభివృద్ధి పనులు పూర్తి కానున్నాయి. ఇప్పటికే అయోధ్య విమానాశ్రయం

మిగతా 4 లో

## లక్ష కోట్లు ఖర్చు చేసి ఫామ్ హౌజ్ కి నీళ్లుచ్చుకున్న ఘనుడు కెసిఆర్

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 26, ఖమ్మం :**
లక్షల కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని, కానీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాం హౌస్ కే నీళ్లు వచ్చాయని ఎద్దేవా చేశారు రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఖమ్మంలో కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన మాట్లాడారు. గత పాలకులు అసమర్థ పాలనతో ప్రతి శాఖ వేల కోట్ల రూపాయలు నష్టాలతో ఉందన్నారు. ఇన్నాళ్లు తెలంగాణ ధ్వంసమైదని అన్నారు. ఏ శాఖ చూసిన వేల కోట్లలో అప్పులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాన్ని గాడిలో పెట్టాలనే తమ ఆత్రుత అన్నారు. తానే ఇంజినీర్ అని గొప్పలు చెప్పుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మీడియా సభ్యులు కూడా కాళేశ్వరం గొప్పలు, దిబ్బలు చూడొచ్చని అన్నారు. త్వరలో మా మంత్రులు సందర్శనకు వెళ్తున్నారని తెలిపారు. కాళేశ్వరం మాత్రం కమీషన్ కోసం హడావిడిగా ప్రారంభించారని తెలిపారు. దేశంలోనే అవమానపర్చేలా కాళేశ్వరం నిర్మాణం ఉందంటూ ఆరోపించారు వెంకటరెడ్డి. ఖమ్మం జిల్లాను వచ్చే 5 ఏళ్లలో 24/7 అభివృద్ధి కోసం కలిసి పని చేస్తామన్నారు. ముగ్గురు మంత్రులకు, ఇన్చార్జి మంత్రిగా తోడుగా వుంటానని అన్నారు. మంత్రి



తుమ్మల ఖమ్మం జిల్లాలో రోడ్లు అన్ని కవర్ చేశారని..ఇంకా మిగిలిన వున్న వాటిని పూర్తి చేస్తామన్నారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీల అమల్లోకి తెచ్చేందుకు ఈ రివ్యూ అని క్లారిటీ ఇచ్చారు. నెల గడవకముందే గ్యారెంటీల అమలు దేశ చరిత్రలో ఇదే మొదలన్నారు.

## మహానందీశ్వరుని సేవలో తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి పూజలు

**టీ మీడియా, డిసెంబర్ 26, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రంలోని శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి కార్తికేయన్ దంపతులు మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, అధికారులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## వినూత్న ప్రదర్శనతో అంగన్వాడీలు

- ఆకలి కేకలు పేరుతో పల్లెం, గరిటలతో మోత మోగించి నిరసన

**టీ మీడియా, డిసెంబర్ 26, మహానంది:**



మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో 15వ రోజు అంగన్వాడి కార్యకర్తలు ఆకలి కేకలు పేరుతో పల్లెం, గరిటలతో మోత మోగించి మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్చాలని,వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచి, గ్యాస్ ని ప్రభుత్వమే సరఫరా చేయాలని,2017 టిఏ డిఎల బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన సరుకులను పంపి, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, లక్ష్మీనారాయణమ్మ, చండీ దేవి, లక్ష్మి , సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## వేదమంత్రాలతో పెద్దపల్లి ఎమ్మెల్యేని ఆశీర్వదించిన వేద పండితులు

**టీ మీడియా, డిసెంబర్ 26, పెద్దపల్లి:**



ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని విజయరమణ రావు నివాసంలో విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరు ఈశ్వరచారీ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ని ఘనంగా అర్చకులు,శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు...

## పలు కుటుంబాలను పరామర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 26, పెద్దపల్లి :**



పెద్దపల్లి నియోజకవర్గంలోని ర్యాకల్ దేవుపల్లి, రాములపల్లి, పూసల లో ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గతంలో కంటే నేరాల సంఖ్య గణనీయంగా తగ్గింది

- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

**టీ మీడియా, డిసెంబర్ 26,బాపట్ల :**




'వార్షిక నేరాల'పై మంగళవారం ఉదయం బాపట్ల జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడారు. అనంతరం జిల్లా పోలీసు క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆవిష్కరించారు.ఎస్పీ మాట్లాడుతూ %ా%. పోలీసు డిపార్ట్‌మెంట్ 2023 లో చేసిన పనులను వివరించారు. గతంలో కంటే నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. కిడ్నాప్, మర్డర్ లు 23 శాతం మేర తగ్గాయన్నారు. దొంగతనం 70 శాతం మేర తగ్గిందని తెలిపారు. రాత్రి పూట పోలీసు సిబ్బంది బీట్ లు పెంచడం కోసం పాత నేరస్తుల పై నిఘా పెంచడం వల్ల సాధ్యమైందని చెప్పారు. చీటింగ్ కేసులు తగ్గాయని అన్నారు. దొంగతనాలు తగ్గాయని, రికవరీ శాతం పెరిగిందని అన్నారు. 2023 లో 70 శాతం డిస్పోజ్ చేశామన్నారు. దిశా యాప్ వాడకం వల్ల నేరాలు తగ్గాయని, మహిళా పోలీసులతో దిశా యాప్ డౌన్లోడ్ చేయించి అవగాహన కల్పించామన్నారు. గంజాయి మీద మొదటి నుంచి తీవ్రంగా పరిగణించి అదుపుచేయగలిగామన్నారు. గంజాయి మీద 5 పిడి యాక్ట్ లు పెట్టామన్నారు. గంజాయి మీద ప్రత్యేకంగా సంకల్పం అనే ప్రోగ్రామ్ ను ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో, కళాశాలలో అవగాహన కల్పించామన్నారు. డ్రంక్ అని అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేయడం వల్ల రోడ్డు యాక్సిడెంట్స్ తగ్గాయన్నారు. రౌడీ షీటర్ లపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రతి వారం పోలీసు స్టేషన్ కు వచ్చి వెళ్ళేలా చేసి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. కోర్టు కేసులపై ఎప్పటికప్పుడు సమీక్షలు జరిపి నిందితులకు శిక్షలు పడేలా చేయగలిగామన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలు అదుపుచేసి వారికి పునరావాసం కల్పించామన్నారు. జిల్లాలోని పోలీసు సిబ్బంది సమిష్టి భాగస్వామ్యంతో నేరాల సంఖ్య తగ్గించగలిగామన్నారు.

## విశ్వం ఉన్నంత వరకు ఎర్ర జెండా ఉంటది

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**టీ మీడియా, డిసెంబర్ 26, హైదరాబాద్:**




విశ్వం ఉన్నంత వరకు ఎర్ర జెండా ఉంటుందని సీపీఐ తెలంగాణ కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు సీపీఐ కార్యాలయంలో సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనంనేని సాంబశివరావు, నారాయణ, చాడా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... "తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ 99వ వార్షికోత్సవ శుభాకా%శీ%క్షలు. కమ్యూనిస్ట్ మేనిఫెస్టో ప్రకటించుకున్న రోజు అనేక బలిదానాలను, అనేక త్యాగాలను ఎదుర్కొని 99 ఏళ్లుగా ముందుకు నడుస్తున్నా%శీ%. 1849 కార్ల్‌మార్క్స్ కమ్యూనిస్ట్ మేనిఫెస్టో రూపొందించారు" అని కూనంనేని సాంబశివరావు తెలిపారు.

**కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు :**

"రష్యా విప్లవం ప్రపంచానికి ఒక మార్గదర్శకాన్ని ఇచ్చింది. బలం ఉన్నోడిదే రాజ్యం కాదు.. శ్రమ పడ్డోడిదే రాజ్యమని కార్ల్‌మార్క్స్ నూతన మార్గాన్ని సూచించారు. ఆ పునాదుల మీదే భారతంలో సీపీఐ ఉద్భవించింది. కమ్యూనిస్ట్ పార్టీ ఉద్భవించిన తర్వాతే అనేక చట్టాలు, సంక్షేమ పథకాలు పుట్టుకొచ్చాయి. దేశంలో ఔట్ సోర్సింగ్ పేరుతో కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు. కోట్లాది మంది పేదరికంతో దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. పాలకుల ప్యారమీటర్స్ పేపర్ల వరకే పరిమితమవుతున్నాయి. ఎర్రజెండా పార్టీ నుంచి ఒక్క ఎమ్మెల్యేని తెలంగాణలో గెలిచాను. రోజుకొక పార్టీ మారే హీనులు కమ్యూనిస్టుల పార్టీలపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారు. 99 ఏళ్లలోకి అడుగు పెట్టాం. ఏడాది పాటు కమ్యూనిస్ట్ ఉత్సవాలు జరుకుంటాం" అని కూనంనేని సాంబశివరావు ప్రకటించారు.

## మారుమూల ప్రాంతాల అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తా

- మంత్రి సీతక్క

**టీ మీడియా, డిసెంబర్ 26, మహబూబాబాద్ :**



జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉన్న వెనకబడిన మండలాలు కొత్తగూడ, గంగారం అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) అన్నారు. మంగళవారం మంత్రి కొత్తగూడ మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, ఐ.టి.డి.ఎ. పీఓ అంకిత్ తో కలిసి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రెండు మండలాల్లో తాగునీటి కొరత అధికంగా ఉన్నందన నిరంతరంగా నీళ్లు అందించే విధంగా అధికారులు దృష్టి సారించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్ర భవనాలకు మరమ్మతులు ఉంటే నిధులు మంజూరు చేస్తానని, అన్ని వసతులు కల్పించాలన్నారు. రాష్ట్రంలోని 14 వేల పోస్టులు ఖాళీలు ఉన్నట్లు తమ దృష్టిలో ఉందని త్వరలోనే భర్తీ చేస్తామని తెలియజేశారు. నిధులు మంజూరైన చోట త్వరితగతిన పనులు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు బ్యాంక్ అదనపు బ్రాంచికి కోరినందున త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాపాలనను అంకిత భావంతో చేపట్టి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలులో భాగంగా ప్రజాపాలన

- మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల పొంగులేటి

**టి మీడియా, డిసెంబర్ 26, ఖమ్మం :**




ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమ అమలుకు చర్యలు చేపట్టిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధికారులతో మంత్రులు ప్రజా పాలన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 28 నుండి, జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టనున్నట్లు అన్నారు. పేద ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా, ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. పథకాలు అమలుజేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పేద వారినుండి వచ్చే ప్రతి దరఖాస్తుకు సానుకూలంగా స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని, పరిధికి మించితే మంత్రుల దృష్టికి తేవాలని అన్నారు. గత పదేండ్లలో రాష్ట్రంలో పేదవారికి ఇల్లు, రేషన్, ఆరోగ్యశ్రీ, ఉద్యోగాలు ఇవ్వలేక పోయామన్నారు. ప్రజా పాలనలో గ్రామ సభలు చేపట్టి, సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించాలన్నారు. మహిళలకు ఫ్రీ బస్ ప్రయాణం ఎంతో మంది మహిళలకు పనులకు వెళ్లడానికి, స్వంత అవసరాలకు ఎంతో ఉపయోగంగా ఉందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంచి అమలు చేస్తున్నాం అన్నారు. 100 రోజులలోపే హామీలన్ని అమలు చేస్తామన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో పేదలు, గిరిజనులు ఎక్కువగా ఉంటారని, బాధ్యతగా, సంయమనంతో, టీమ్ గా విధులు నిర్వర్తించాలని, అధికారులు 18 గంటలు కష్టపడాలని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 6 గ్యారంటీలు, సంక్షేమ పథకాలు అమలుచేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు లేనప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు. ప్రజా పాలన పై అధికారులు స్పష్టత రావాలని, కార్యక్రమం బాగుగా జరిగిందనే కీర్తి పొందాలని అన్నారు. గ్రామ, మండల స్థాయిలో మంచిగా పనిచేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని, ప్రభుత్వానికి అధికారులు రెండు కళ్ళని, ప్రభుత్వం పాలసీలు చేస్తే, అమలు బాధ్యత అధికారులదని అన్నారు. పథకాలు అర్హులకు అందినప్పుడే అధికారులకు తమ విధుల పట్ల సంతృప్తి కలుగుతుందని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు చేరువగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి స్వీకారం చుట్టిందని, డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మునిసిపాలిటీ లోని ప్రతీ వార్డులలో సభ నిర్వహించి, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. గ్రామ సభల షెడ్యూల్ ముందస్తుగా తెలియజేయాలని, ప్రణాళికాబద్ధంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి 100 మందికి ఒక కౌంటర్, నీడ కొరకు షామియానా, త్రాగునీరు తదితర మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి ప్రజా పాలన సభ నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అధికారులు సమిష్టిగా కృషి చేస్తేనే మంచి ఫలితం ఉంటుందని, అధికారులు బాధ్యతగా తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు.

కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ, ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ఉదయం 8 గంటల నుండి మ. 12 గంటల వరకు, మ. 12 గంటల నుండి సా. 6 గంటల వరకు రెండు షిఫ్టుల్లో ప్రజా పాలన సభలు నిర్వహిస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాల్లో 481 గ్రామ పంచాయతీలు, 4 మునిసిపాలిటీల్లో 114 వార్డులు ఉన్నట్లు తెలిపారు. జనాభాకు అనుగుణంగా టీములు ఏర్పాటు చేసి, కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేస్తామన్నారు.కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ డా. వినీత్ మాట్లాడుతూ, ప్రజా పాలన సభలకు బందోబస్తు చేపట్టనున్నట్లు, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. సభలలో క్యూ ల నిర్వహణలో వయోవృద్దులు, దివ్యా%శీ%గులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 21 మండలాల్లో 589 గ్రామ పంచాయతీలు, 4 మునిసిపాలిటీల్లో 125 వార్డులు ఉన్నట్లు తెలిపారు. 59 బృదాలు ఏర్పాటు చేసి, రోజుకు రెండు షిఫ్టుల్లో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, వార్డుల్లోని అన్ని కుటుంబాలని కవర్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖమ్మం జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్లు డా. రాంబాబు, మధుసూదన్ రాజు, ఉమ్మడి జిల్లా వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: రేవంత్

**టీ మీడియా, డిసెంబర్ 26, హైదరాబాద్::**



పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పారిశ్రామికవేత్తలకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు సులభంగా అందిస్తామని, మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. "ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివఅద్ధిని వేగవంతం చేస్తాం. కొంగర కలాన్ ఉత్పాదక కేంద్రానికి, పాక్స్‌కాన్ భవిష్యత్ ప్రాజెక్టులకు సహకారం అందిస్తాం" అని సీఎం తెలిపారు. ఈ భేటీలో మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తా

- తుమ్మల నాగేశ్వరరావు

**టి మీడియా, డిసెంబర్ 26,ఖమ్మం:**



పేదలు, బడుగు బలహీన వర్గాల ఆశయాలకు అనుగుణంగానే పాలన ఉంటుందని హామీనిచ్చారు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అలాగే గిరిజనుల ఆత్మగౌరవ నిలబెట్టే విధంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తామని అన్నారు మంగళవారం ఉదయం ఖమ్మం జిల్లా కేంద్రంలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా కార్యాలయానికి వెళ్లిన మంత్రి నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కృతజ్ఞత సమావేశంలో మాట్లాడుతూ, ఇప్పుడు మీ అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీలో అవకాశం వచ్చిందని, తాను శాయశక్తులా ప్రయత్నించి గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గత పాలకులు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాన్ని ఎండగట్టారని, ఎన్నికల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ కాపాడేందుకు నా గెలుపుకు కృషి చేసిన విషయాన్ని నేను ఎప్పుడూ మర్చిపోనని అన్నారు. గత ప్రభుత్వంలో తాను మంత్రి గా ఉన్నప్పుడు ఎక్కువ శాతం గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం పాటుపడిన విషయం గుర్తు చేశారు. తన విజయానికి సహకరించిన ప్రజాపంథా నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు మంత్రి. ఈ సమావేశంలో ప్రజాపంథా నాయకులు పోటు రంగారావు, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల జీతాల పెంపు

- 28న ఇళ్ల పట్టాలు పంపిణీ
- టిడిటి పాలక మండలి

**టి మీడియా, డిసెంబర్ 26,తిరుమల:**



ఉద్యోగులకు తిరుమల పాలక మండలి తీపి కబురు వినిపించింది.. జీతాల పెంపుతో పాటు ఇళ్ల పట్టాలను సైతం ఇవ్వనున్నట్లు ప్రకటించింది.. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి అధ్యక్షతన నేడు జరిగిన పాలకమండలి సమావేశంలో పలు నిర్ణయాలను తీసుకున్నారు.. ఆ వివరాలను భూమన మీడియాకు వెల్లడించారు.పస్తుతం పని చేస్తున్న 3,518 ఉద్యోగులకు ఇంటి పట్టాలు ఈ నెల 28న ఇవ్వనున్నట్లు చెప్పారు.. అలాగే పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సైతం త్వరలో ఇళ్ల పట్టాలు ఇస్తామని ప్రకటించారు.. పోటు,శానిటేషన్, కాంటాక్ట్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు భూమన వెల్లడించారు. అలాగే తిరుమలలో ఉండే మఠాలకు ప్యాకేజ్ ను కోటి రూపాయిల వరకూ పెంపు చేశారు.. ఝార?ండ్ లో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు.

**పాలక మండలి నిర్ణయాలు ఇవే..**

టీటీడీ ఉద్యోగులకు ఈనెల 28న 3,518 మందికి ఇంటి పట్టాలు ఇవ్వాలని నిర్ణయం.జనవరిలో మరో 1500 మందికి ఇంటి పట్టాలు ఇవ్వాలని నిర్ణయం.రిటైర్డ్ ఉద్యోగులు తదితరుల కోసం మరో 350 ఎకరాలు 85 కోట్లతో ప్రభుత్వం నుంచి కొనుగోలు చేయాలని నిర్ణయం

శానిటేషన్ ఉద్యోగులు వర్క్ కాంట్రాక్టు ఉద్యోగులు వేతనాలు పెంచాలని నిర్ణయం.పోటు కార్మికులకు వేతనాలు 28 వేల నుండి 38 వేలుకు పెంపు, 10 వేలు పెంచాలని నిర్ణయం.వాహనం బేరర్లు, ఉగ్రాణం కార్మికులు, స్కిల్ లేబర్‌గా గుర్తించి తగిన విధంగా వేతనాలు పెంచాలని నిర్ణయం.ఫిబ్రవరిలో రెండు రోజులు పాటు దేశవ్యాప్తంగా పీఠాధిపతులను ఆహ్వానించి సదస్సు నిర్వహించాలని నిర్ణయం.కళ్యాణకట్టలో పీస్ రేట్ బార్బర్ల వేతనాలు కనీసం 20,000 ఇవ్వాలని నిర్ణయం.తిరుపతిలో పాత సత్రాలు తొలగించి కొత్త అతిథి గృహాల నిర్మాణం టెండర్లకు ఆమోదం.తిరుపతి పారిశుద్ధ్యం పనులు కోర్టు తుది తీర్పుకు లోబడి ఆమోదించాలని నిర్ణయంఝార?ండ్ రాష్ట్రంలో ఆ ప్రభుత్వం టీటీడీకి ఇచ్చిన 100 ఎకరాల్లో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని నిర్ణయం.చంద్రగిరిలో మూలస్థానం ఎల్లమ్మ ఆలయానికి అభివృద్ధి పనుల కోసం రెండు కోట్ల కేటాయింపు.శ్రీనివాస దివ్య అనుగ్రహ యాగం చేసే భక్తులకు 300 రూపాయల ప్రత్యేక దర్శనం కల్పించాలని నిర్ణయం.శ్రీవారి ఆలయ పెద్ద జీయర్, చిన్న జీయర్ మఠాలకు ప్రతీ ఏటా ఇచ్చే ప్యాకేజీకి మరో కోటి రూపాయలు పెంపుపెద్ద జీయర్ మఠానికి రెండు కోట్లు నుండి రెండు కోట్ల 60 లక్షలకు పెంపు.చిన్న జీయర్ మఠానికి ఒక కోటి 70లక్షల నుండి 2 కోట్ల 10 లక్షలకు పెంపు.

## బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడి పై కేసు నమోదు

**టీ మీడియా, డిసెంబర్ 26, హైదరాబాద్ :**



ప్రజాభవన్ వద్ద బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు తన కారుతో బీభత్సం సృష్టించాడు. డిసెంబర్ 23 తెల్లవారు జామున మూడు గంటల సమయంలో ప్రజాభవన్ భారికేడ్లను తన కారుతో ఢీకొట్టాడు. దీంతో భారికేడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కారు ప్రమాదానికి గురైన వెంటనే రాహెల్ అక్కడి నుంచి పారిపోయారు.కేసు తప్పుదోవ పట్టించేందుకు వేరే వ్యక్తి కారు డ్రైవ్ చేసినట్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీనిపై వెస్ట్ జోన్ డిసిపి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రాహెల్ పరారీ లో ఉన్నాడు..మిగతా వారిని అదుపులోకి తీసుకున్నా మన్నారు. రాహెల్ ఇంట్లో పనిచేసే డ్రైవర్ తానే డ్రైవ్ చేసి నట్లుగా పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి లొంగిపోయా డని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్ కేసులో దర్యాప్తును వేగవంతం చేశామని, ఈ కేసులో ఎవరున్నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. న్యూ ఇయర్ కోసం ఏర్పాటు చేసినటువంటి బ్యారికేట్స్ ను అతివేగంగా వచ్చి బిఎమ్ డబ్ల్యూ కారు ఢీ కొట్టిందని, కారులో ఇద్దరు యువకులతో పాటు ఇద్దరు యువతులు ఉన్నారని చెప్పారు.

## సమ్మె సైరన్ మోగించిన పారిశుద్ధ్య కార్మికులు

**టీ మీడియా, డిసెంబర్ 26,అమరావతి:**



తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ ఒప్పంద, పొరుగుసేవల సిబ్బంది నిరవధిక సమ్మెకు దిగారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ అమలు చేయాలంటూ మంగళవారం నుంచి సమ్మెకు పిలుపునిచ్చారు.దాదాపు 50 వేల మంది సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల రోడ్లెక్కారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీతం రూ. 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు..పారిశుద్ధ్య కార్మికులంటే ఎంతో ప్రేమాభిమానాలు కురిపించి, వారు చేస్తున్న వృత్తిపట్ల ఎంతో గౌరవం ప్రదర్శించిన సీఎం జగన్ గత నాలుగున్నరేళ్లలో తమకు ఏం చేశారని వాళ్లు ప్రశ్నిస్తున్నారు. కార్మిక సంఘాలు చేసిన విజ్ఞప్తులు అరణ్యరోదనగానే మిగిలాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో చుట్టూ ఉన్న గ్రామాలను విలీనం చేయడంతో నగరాల, పట్టణాల విస్తీర్ణం పెరిగింది. అదే స్థాయిలో కార్మికుల సంఖ్యను పెంచడం లేదు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు తీవ్రమైన పని ఒత్తిడితో సతమతమవుతున్నారు. కార్మికుల సంఖ్యను పెంచాలన్న వారి డిమాండ్‌ను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పెరిగిన పని ఒత్తిడి మేరకు వేతనమైనా పెంచారా అంటే అదీ లేదు. ఒక్కో కార్మికుడికి రూ.15 వేల వేతనం ఇస్తున్నారు. ఆరోగ్య భత్యం (హెల్త్ ఎలవెన్స్) కింద ఇచ్చే రూ.6 వేలను కరోనా తరువాత ప్రభుత్వం నిలిపివేయడంతో కార్మికులు ఆందోళన చేసి తిరిగి సాధించుకోవాల్సి వచ్చింది..

## సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటించాలి

**టీ మీడియా, డిసెంబర్ 26, వనపర్తి బ్యూరో :**



ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డిని కలిసిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ , వనపర్తి జిల్లా నాయకులు భగవాన్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గిరిజన బిడ్డల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించి సెలవు దినంగా ఇవ్వాలని జరగబోయే అసెంబ్లీ సమావేశంలో సేవాలాల్ జయంతి సెలవుదినంగా ప్రకటించాలని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడాలని వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డిని మెమోరండం ఇచ్చి కోరిన గిరిజన నాయకులు ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీను నాయక్, బుచ్చానాయక్, లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జెడియు జాతీయ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ రాజీనామా.!

**టీ మీడియా, డిసెంబర్ 26, పాట్నా:**



బీహార్‌లో జెడి(యు) జాతీయ అధ్యక్షుడి పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. డిసెంబర్ 29న ఢిల్లీలో జరిగే పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ అంశంపై బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నిర్ణయం తీసుకోనున్నట్లు మంగళవారం ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ యాదవ్, తేజస్వి యాదవ్‌లతో లలన్ సింగ్ సన్నిహితంగా వుండడం నచ్చలేదని సమాచారం. ఇండియా ఫోరంలో పార్టీ సరైన స్టాండ్‌ను ప్రదర్శించలేదని కూడా లలన్ సింగ్ పట్ల నితీష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. లాలూతో ఉన్న సాన్నిహిత్యం కారణంగానే లలన్ సింగ్‌ను ఆ పదవి నుంచి నితీష్ తొలగించారని బిజెపి ఎంపి, మాజీ డిప్యూటి సిఎం సుశీల్ కుమార్ మోడీ కూడా ఇటీవల ప్రకటించడం గమనార్హం. డిసెంబర్ 29న నిర్వహించే సమావేశంలో నితీష్ కుమార్ స్వయంగా పార్టీ అధ్యక్షుడి బాధ్యతలు స్వీకరించవచ్చు లేదా అధ్యక్ష పదవికి కొత్త నాయకుడిని నియమించవచ్చని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే లలన్ సింగ్ రాజీనామాను నితీష్ కుమార్ తిరస్కరించే అవకాశం కూడా ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో అధ్యక్షుడిగా కొత్తవారిని తీసుకుంటే కార్యకర్తల్లో గందరగోళం ఏర్పడుతుందని పార్టీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. లలన్ సింగ్ రాజీనామా నిర్ణయాన్ని జెడి (యు) పార్టీ ఖండించింది. లలన్ సింగ్ తన పదవిలో కొనసాగుతున్నారని, ఆయన రాజీనామా చేయలేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## క్రిస్మస్ వేడుకల్లో బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి ఉష

**టీ మీడియా, డిసెంబర్ 26, పెద్దపల్లి:**



పెద్దపల్లి పట్టణ కేంద్రంలో న్యూ బిలీవర్స్ చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జీ దాసరి ఉష . అనంతరం చర్చి పాస్టర్స్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించి వారిని శాలవాతో సన్మానించారు. అనంతరం వారు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామీల శారద, బీసీ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షులు సిరా వేణి స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో కాశీనాయన ఆరాధన ఉత్సవాలు

**టీ మీడియా, డిసెంబర్ 26, మహానంది:**

మహానంది మండలం బుక్కాపురం లోని కాశిరెడ్డి నాయన ఆలయ నిర్మాణ కర్త వెంకటసుబ్బమ్మ, బోయలకుంట్ల సమీపంలోని అవధూత కాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వాహకురాలు టి .రత్నమ్మ మహానంది ఫారం సీతారాంపురం గ్రామాల వద్ద ఉన్న కాశీనాయన ఆశ్రమాల్లో ఆరాధన ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. అలాగే జ్యోతుల ప్రదర్శన హైదరాబాద్కు చెందిన కళాకారులచే కోలాటం, తాళం భజనలు చేశారు. అనంతరం అన్నదానం వేలాది మందికి నిర్వహించారు.



## వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

### చేసిన సింగంసెట్టి దుర్గారావు

**టీ మీడియా, డిసెంబర్ 26, చింతూరు :**

శాసనసభ్యుడు వంగవీటి రంగా 35వ వర్ధంతి వేడుకలు మంగళవారం నాడు చింతూరు డివిజన్ కేంద్రములో హెూటల్ దుర్గారావు ఇంటి వద్ద వంగవీటి మోహనరంగా చిత్ర పటానికి పూలమాల వేసి తొలుత ఆర్టీసీ బస్టాండ్ వద్ద మోహన్రంగా బ్యానర్ను ఆవిష్కరించి నివాళులు అర్పించారు. అనంతరం వంగవీటి రంగా పేరు మీద చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు పాలు బ్రెడ్ లను వైద్యం నిమిత్తం వచ్చిన రోగులకు పంచారు. అనంతరం సాయంత్రం నాడు చింతూరు లో ఉన్న క్రీడా మైదానం లో క్రీడాకారుల అవసరాల నిమిత్తం స్టేజ్ నిర్మాణం నకు తన స్వంత కర్చుతో చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడా మైదానం నందు కొబ్బరికాయ కొట్టే స్టేజ్ శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ విషయంతో మండలం లోని క్రీడాకారుల అందరూ సింగంసెట్టి దుర్గారావు కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుకునురు నరేంద్ర ,కుకునురు హరేంద్ర,అశోక్ రవి మరియు చింతురు క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**టీ మీడియా, డిసెంబర్ 26, ఖమ్మం రూరల్ :**

అధికారం ఉన్న లేకపోయినా పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండాని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సిపిఐ 99వ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ క్రాస్ రోడ్డులో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ వంద సంవత్సరాల సిపిఐ పార్టీ సుదీర్ఘ ప్రయాణంలో అనేక కష్టనష్టాలు వచ్చినప్పటికీ ఎర్రజెండా వన్నె ఎక్కడ తగ్గలేదన్నారు అదేవిధంగా నాటి నుంచి నేటి వరకు ఎర్రజెండా చేతబట్టి పేదలు, కార్మిక వర్గం , రైతులు, నిస్సహాయుల పట్ల అనేక పోరాటాలు చేసి అండగా నిలిచిందన్నారు. అధికారం కోసం అనేక జెండాలు పుట్టుకొచ్చి కోల్పోయిన తర్వాత కనుమరుగవుతుంటాయన్నారు. కానీ పేదల ఆశాజ్యోతి అయిన ఎర్రజెండా ఎప్పటికీ అజరామరమే అన్నారు. అనంతరం సిపిఐ శ్రేణులతో కలిసి కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జాతీయ సమితి సభ్యులు శేషగిరి, సిపిఐ నాయకులు వెంపటి సురేందర్, మిడకంటి పెద్ద వెంకటరెడ్డి , దండి రంగారావు , వెన్నం భాస్కర్ , శాబాదు పెద్ద సైదిరెడ్డి, చిన్న సైదిరెడ్డి, పాల్వాయి యోబు, రామాచారి , బియ్యాల రాజు , ప్రగతి కో-ఆపరేటివ్ ఆటోనగర్ డైరెక్టర్ బుర్ర ఉప్పలయ్య , ఏఐటియుసి మండల కార్యదర్శి ఆరెంపుల సతీష్, మేళ్లచెరువు శ్రీకాంత్, యువజన సంఘం నాయకులు రెబ్బగొండ్ల గోపి , కృపాకర్, రాజు, ఆనంద్ , జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు బాధతో రైతు ఆత్మహత్య

**టీ మీడియా, డిసెంబర్ 26, మహానంది:**



మహానంది మండలం సీతారామపురం గ్రామానికి చెందిన రైతు తాళ్లూరి జగన్ శ్రీనివాసులు (55) అప్పులు అధికమై పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందారు. మహానంది ఎస్సై జి నాగేంద్రప్రసాద్ తెలిపిన వివరాల మేరకు పంటలు పండించడానికి జగన్ శ్రీనివాసులు బ్యాంకులో రూ. 5,00000, ప్రైవేట్ గా, నాలుగు లక్షలు పైగా అప్పులు చేయడం జరిగిందని, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈనెల 24వ తేదీన వరి పొలానికి మందు కొట్టి ఇంటికి వచ్చిన తర్వాత, ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి, క్రిమిసంహార మందు తాగి నట్లు తెలిపారు. వెంటనే వారి కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య సావిత్రి, కుమార్తె సాయి చందు ,కుమారుడు జితేంద్ర ఉన్నారని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# కమ్యూనిస్టు పార్టీ ద్వారానే సమానత్వం సిద్ధిస్తుంది

### సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్

**టీ మీడియా, డిసెంబర్ 26, జవహర్ నగర్ :**

భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) 99వ వ్యవస్థాపక దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం బాలాజీ నగర్, సీపీఐ కాలనీలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ తోటపల్లి శంకర్ ఎర్ర జండాను ఎగురావేశారు,

సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ ఈ కార్యక్రమానికి సీపీఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తోటపల్లి శంకర్ మాట్లాడుతు. కమ్యూనిస్టు పార్టీ ద్వారానే సమానత్వం సిద్ధిస్తుందని 1925 డిసెంబర్ 26న ఉత్తర్ ప్రదేశ్ లోని కాన్పూర్ నగరంలో సీపీఐ పార్టీ ఆవిర్భవించిందని, భారత దేశ స్వాతంత్ర పోరాట ఉద్యమంలో సీపీఐ పార్టీ ప్రధాన పాత్ర భూమిక పోసించిందని అన్నారు, కార్మికులు, శ్రామికులు బడుగు బలహీన వర్గాల కోసం, రైతులు, వ్యవసాయ కూలీలు, యువతీ యువకులు, మధ్య తరగతి, పేదల ప్రజల సంక్షేమం కోసం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి వారి హక్కులను సాధించిందన ఘన చరిత్ర సీపీఐ పార్టీకి ఉందని అన్నారు. మేడ్చల్ జిల్లాలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్వంత ఇండ్లు లేని వేలాది మంది పేదల కోసం ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కేవరకు రాజిలేని పోరాటాలు నిర్వహిస్తామని, సీపీఐ 99 వ్యస్థాపక దినోత్సవన్ని స్ఫూర్తిగా తోసుకొని ప్రజా సమస్యల పరిస్కారం కోసం కలిసివచ్చే ప్రజా తంత్ర వాదులను, శక్తులను కలుపుకొని పోరాటాలను ఉదృతం చేస్తామని తోటపల్లి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప, సీపీఐ కాప్రా మండల సహాయ కార్యదర్శి రాజేశ్వరి, జిల్లా యువజన సమాఖ్య నాయకులు పెద్దమెతరీ లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకులు ఎల్లయ్య, సీపీఐ నాయకులు నర్సింహా, కీసర మండల సహాయ కార్యదర్శి రవి నాయక్, మహిళ నాయకురాళ్లు మల్లిక, విజయ, తదితరులు పాల్గొన్నారు,






## కొవిడ్ న్యూ స్ట్రైయిన్ ప్రమాదకరం కాదు.. ఆందోళన వద్దు

### ఢిల్లీ ఆరోగ్య మంత్రి

**టీ మీడియా, డిసెంబర్ 26, న్యూఢిల్లీ:**

కరోనా న్యూ స్ట్రెయిన్ (జె ఎన్. 1) వేగంగా విస్తరిస్తుండటంపై ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న కొవిడ్ స్ట్రెయిన్ అంత ప్రమాదకరం ఏమీ కాదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కరోనా బాధితుల కోసం ఆస్పత్రుల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. 'దేశంలో విస్తరిస్తున్న కొవిడ్ న్యూ స్ట్రెయిన్ ఒమిక్రాన్ రకం కరోనా వైరస్‌కు సబ్ వేరియంట్. ఇది రెండు రూపాల్లో ఉంది. ఈ రెండు రూపాలు కూడా ప్రమాదకరం కాదు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అంతే తప్ప భయాందోళనలు సృష్టించకూడదు. కేసులు పెరుగుతుండటంతో ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహిస్తున్నాం' అని ఢిల్లీ ఆరోగ్య మంత్రి చెప్పారు.

## 30న అయోధ్యకు ప్రధాని మోడీ..

**మొదటిపేజీతరువాయి**

మొదటి దశ పనులు పూర్తయ్యాయి. వాణిజ్య విమాన కార్యకలాపాలు ఇక్కడ ప్రారంభం కానున్నాయి. మరోవైపు అయోధ్యలో ఆధునిక రైల్వే స్టేషన్ సిద్ధమైంది. ఉత్తరప్రదేశ్‌లో పూర్తిగా ఎయిర్ కండిషన్ చేయబడిన మొదటి రైల్వే స్టేషన్ అయోధ్య రైల్వే స్టేషన్ కానుంది. కొత్త స్టేషన్ భవనం రామ పాదముద్రతో మూడు అంతస్తుల భవనం. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నుండి ప్రయాణీకులను రక్షించడానికి డ్రాప్-ఆఫ్ జోన్ వద్ద అదనపు ఫ్రంట్ పోర్చ్ కూడా ఏర్పాటు చేశారు. వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు కొత్త రైల్వే స్టేషన్ భవనం సామాన్యులతో సహా వికలాంగులకు కూడా అందరికీ అందుబాటులో ఉంటుంది. 'ఐజిబిసి సర్టిఫైడ్ గ్రీన్ స్టేషన్ భవనం'. ప్రయాణికుల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్టేషన్ ఆవరణలో 12 లిఫ్టులు, 12 ఎస్కలేటర్లు, ఫుడ్ ప్లాజా, పూజ అవసరాల కోసం దుకాణాలు, క్లోక్ రూమ్, సిక్ రూమ్, చైల్డ్ కేర్ రూమ్ తదితర ఏర్పాట్లు చేశారు.

## జెడియు జాతీయ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ రాజీనామా.!



**టీ మీడియా, డిసెంబర్ 26, పాట్నా:**

బీహార్‌లో జెడి(యు) జాతీయ అధ్యక్షుడి పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. డిసెంబర్ 29న ఢిల్లీలో జరిగే పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ అంశంపై బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నిర్ణయం తీసుకోనున్నట్లు మంగళవారం ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ యాదవ్, తేజస్వి యాదవ్‌లతో లలన్ సింగ్ సన్నిహితంగా వుండడం నచ్చలేదని సమాచారం. ఇండియా ఫోరంలో పార్టీ సరైన స్టాండ్‌ను ప్రదర్శించలేదని కూడా లలన్ సింగ్ పట్ల నితీష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. లాలూతో ఉన్న సాన్నిహిత్యం కారణంగానే లలన్ సింగ్‌ను ఆ పదవి నుంచి నితీష్ తొలగించారని బిజెపి ఎంపి, మాజీ డిప్యూటి సిఎం సుశీల్ కుమార్ మోడీ కూడా ఇటీవల ప్రకటించడం గమనార్హం. డిసెంబర్ 29న నిర్వహించే సమావేశంలో నితీష్ కుమార్ స్వయంగా పార్టీ అధ్యక్షుడి బాధ్యతలు స్వీకరించవచ్చు లేదా అధ్యక్ష పదవికి కొత్త నాయకుడిని నియమించవచ్చని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే లలన్ సింగ్ రాజీనామాను నితీష్ కుమార్ తిరస్కరించే అవకాశం కూడా ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో అధ్యక్షుడిగా కొత్తవారిని తీసుకుంటే కార్యకర్తల్లో గందరగోళం ఏర్పడుతుందని పార్టీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. లలన్ సింగ్ రాజీనామా నిర్ణయాన్ని జెడి (యు) పార్టీ ఖండించింది. లలన్ సింగ్ తన పదవిలో కొనసాగుతున్నారని, ఆయన రాజీనామా చేయలేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## క్రిస్మస్ వేడుకల్లో బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి ఉష

**టీ మీడియా, డిసెంబర్ 26, పెద్దపల్లి:**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో న్యూ బిలీవర్స్ చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జీ దాసరి ఉష . అనంతరం చర్చి పాస్టర్స్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించి వారిని శాలవాతో సన్మానించారు. అనంతరం వారు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామీల శారద, బీసీ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షులు సిరా వేణి స్వప్న, తదితరులు పాల్గొన్నారు.





## కోవిడ్ మరణం వాస్తవం కాదు

### స్పందించిన వైద్యారోగ్యశాఖ మంత్రి

**టీ మీడియా, డిసెంబర్ 26, హైదరాబాద్ :**

తెలంగాణలో కరోనా మరణంపై వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు. రాష్ట్రంలో కోవిడ్ కారణంగా ఎవరూ మరణించలేదని తెలిపారు. కోవిడ్ మరణం నమోదు అంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని వెల్లడించారు. ఉస్మానియాలో చనిపోయిన వ్యక్తికి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్పారు. కోవిడ్ మరణం అనే అంశంపై వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో ఆరా తీసిన మంత్రి.. మహమ్మారి పరిస్థితిపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. రాష్ట్రంలో కోవిడ్ పరిస్థితిపై సాయంత్రం ఐదు గంటలకు మంత్రి సమీక్ష చేయనున్నారు. పూర్తిస్థాయి కరోనా వివరాలతో రావాలని వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు..ఇదిలా ఉండగా ఉస్మానియా ఆసుపత్రిలో కోవిడ్‌తో ఇద్దరురోగులు ప్రాణాలు విడిచినట్లు వార్తలు వచ్చాయి. మరో ఇద్దరు జూనియర్ డాక్టర్‌లకు సైతం పాజిటివ్‌గా తేలింది. అనారోగ్య సంబంధిత వ్యాధిలతో ఇద్దరు వ్యక్తులు ఆసుపత్రిలో చేరగా.. సమస్య తీవ్రం కావడంతో ఇద్దరురోగులు మరణించారు. మృతులకు కరోనా పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా వైద్యులు నిర్ధారించిన్లు సమాచారం..



## సమ్మె సైరన్ మోగించిన పారిశుద్ధ్య కార్మికులు

**టీ మీడియా, డిసెంబర్ 26,అమరావతి:**

తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ ఒప్పంద, పొరుగుసేవల సిబ్బంది నిరవధిక సమ్మెకు దిగారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ అమలు చేయాలంటూ మంగళవారం నుంచి సమ్మెకు పిలుపునిచ్చారు. దాదాపు 50 వేల మంది సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల రోడ్లెక్కారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీతం రూ. 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు..పారిశుద్ధ్య కార్మికులంటే ఎంతో ప్రేమాభిమానాలు కురిపించి, వారు చేస్తున్న వృత్తిపట్ల ఎంతో గౌరవం ప్రదర్శించిన సీఎం జగన్ గత నాలుగున్నరేళ్లలో తమకు ఏం చేశారని వాళ్లు ప్రశ్నిస్తున్నారు. కార్మిక సంఘాలు చేసిన విజ్ఞప్తులు అరణ్యరోదనగానే మిగిలాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో చుట్టూ ఉన్న గ్రామాలను విలీనం చేయడంతో నగరాల, పట్టణాల విస్తీర్ణం పెరిగింది. అదే స్థాయిలో కార్మికుల సంఖ్యను పెంచడం లేదు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు తీవ్రమైన పని ఒత్తిడితో సతమతమవుతున్నారు. కార్మికుల సంఖ్యను పెంచాలన్న వారి డిమాండ్‌ను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పెరిగిన పని ఒత్తిడి మేరకు వేతనమైనా పెంచారా అంటే అదీ లేదు. ఒక్కో కార్మికుడికి రూ. 15 వేల వేతనం ఇస్తున్నారు. ఆరోగ్య భత్యం (హెల్త్ ఎలవెన్స్) కింద ఇచ్చే రూ. 6 వేలను కరోనా తరువాత ప్రభుత్వం నిలిపివేయడంతో కార్మికులు ఆందోళన చేసి తిరిగి సాధించుకోవాల్సి వచ్చింది..

## సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటించాలి

**టీ మీడియా, డిసెంబర్ 26, వనపర్తి బ్యూరో :**



ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డిని కలిసిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ , వనపర్తి జిల్లా నాయకులు భగవాన్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గిరిజన బిడ్డల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించి సెలవు దినంగా ఇవ్వాలని జరగబోయే అసెంబ్లీ సమావేశంలో సేవాలాల్ జయంతి సెలవుదినంగా ప్రకటించాలని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడాలని వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డిని మెమోరండం ఇచ్చి కోరిన గిరిజన నాయకులు ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీను నాయక్, బుచ్చానాయక్, లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

